ఎస్పీ కార్యాలయానికి నాలుగు ఫిర్యాదులు

ఫిర్యాదు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, మే 20 : నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయానికి సోమవారం నాలుగు ఫిర్యాదులు అందాయి. పార్లమెంట్ ఎన్నికల అనంతరం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు సమస్యలపై అదనపు ఎస్పీకి ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రామేశ్వర్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పోలీస్ ప్రజావాణి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా ప్రాంతాల అధికారులకు సూచించారు.

బెల్ట్‌షాపు తొలగించాలి

నాగర్‌కర్నూల్ నల్లవెల్లి రోడ్డులోని ఐఎంపీ పాఠశాల సమీపంలో ఇం డ్ల మధ్యన నిర్వహిస్తున్న బెల్ట్‌షాప్‌ను తొ లగించాలని ప్రజావాణిలో అదనపు ఎస్పీ రామేశ్వర్‌కు కాలనీ వాసులు ఫిర్యాదు చేశా రు. విషయమై గతంలో 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఓ మీడియా చానల్‌లో పనిచేస్తున్నట్లుగా నకిలీ రిపోర్టర్ ఫోన్ చేసి బెదిరిస్తున్నాడని ఆరోపించారు. బెల్ట్ షాపు ఉండడంతో కాలనీలో మహిళలు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

తాడూరు, మే 20 : మండలంలోని సిర్సవాడలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని కమిటీ సభ్యులు మహేశ్వరం తెలిపారు. సోమవారం ఉదయం 8గంటలకు గణపతి పూజ, ధ్వజారోహణ, అంకురారోహణ, సత్యనారాయణ స్వామివ్రతం నిర్వహించారు. సాయంత్రం ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా మంగళవారం మహాకుంభాభిషేకం, గీతాయజ్ఞం, 22న సుదర్శనహోమం, కల్యాణ మహోత్సవం, 23న రథోత్సవం, 24న చక్రస్నాన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపుఖాయం

- మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు..

వెల్దండ, మే 20 : నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు ఖాయమని మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, మండల నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ గెలుపుకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజలను కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, ప్రభాకర్, సోమయ్య, రామచంద్రగౌడ్, రవి, ఎంజ్యానాయక్, అమ్మనాయక్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులకు మాజీ మంత్రి పరామర్శ

బీఆర్‌ఎస్ నాయకులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మే 20: పట్టణంలోని అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బీ ఆర్ ఎస్ నాయకుల ఇంటికి వెళ్లి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. మర్రికుంట 9వ వార్డుకు చెం దిన బీఆర్ ఎస్ నాయకుడు శాంతన్న, వా ర్డు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్ గుండెనొప్పితో చికిత్సపొంది విశ్రాం తి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కార్యకర్తలతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూ సుకోవాలని సూచించారు. కార్యక్రమం లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు నర్సింహ, మాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వినతి ఇస్తున్న ఉపాధ్యాయు సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్, మే 20 : ఈనెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నయ్య, జిల్లా కార్యదర్శులు మహేశ్‌బాబు, శంకర్, శ్రీనివాసులు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌కు వినతి అందజేశారు. జిల్లా ఎన్నికల అధికారులకు, అన్ని స్థాయిల్లో పోలింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలింగ్ ఆఫీసర్లుగా ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వలేదని, వాటిని తప్పకుండా పాఠశాల రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉన్నందున తక్షణమే అటెండెన్స్ సర్టిఫికెట్లను మంజూరు చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

వట్టిబోయిన 'తుర్కదిన్నె'

- అపహరణకు గురైన తూము గేట్లు
- మరమ్మతులు చేయాలని వేడుకుంటున్న ఆయకట్టు రైతులు

కోడేరు, మే 20 : ఒకనాడు వందల ఎకరాలకు సాగునీరు అందించిన కోడేరు మండల పరిధిలోని తుర్కదిన్నె డ్యాం ప్రస్తుతం చుక్క నీరు లేక జలకళ తప్పి వెలవెలబోతున్నది. కొన్నేండ్లుగా కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో తూము గేట్లు అపహరణకు గురయ్యాయి. అలాగే కాల్వలు మొత్తం పూడిపోవడంతో సాగునీరు సరిగా అందక ఆయకట్టు పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొల్లాపూర్ సంస్థానాదీశుల హయాంలో సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యత కల్పించి కోడేరు మండలం తుర్కదిన్నె గ్రామానికి సమీపంలో ఉన్న వాగుకు అడ్డంగా మట్టి కట్టను నిర్మించారు. దానికింది భాగంలో పెద్ద పెద్ద బండరాళ్లతో అలుగు నిర్మించారు. భారీ వర్షాలకు డ్యాం మట్టికట్ట తెగిపోయి అలుగు కొట్టుకుపోయింది. అప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో దీని ప్రాధాన్యతను గమనించిన అప్పటి ఎమ్మెల్యే తుర్కదిన్నె గ్రామవాసి అయిన స్వర్గీయ కొత్త వెంకటేశ్వర్‌రావు హయాంలో సుమారు రూ.40లక్షల వ్యయంతో అలుగు అడుగు భాగంలో సిమెంట్ కట్ట నిర్మించారు. డ్యాంకు కుడివైపున ఒక తూము, ఎడమవైపున నాలుగు తూములు ఏర్పాటు చేసి డ్యాంలో నీళ్లు నిల్వ ఉండే విధంగా అభివృద్ధి చేశారు. తదనంతర కాలంలో అదనంగా మరో రూ.20 లక్షలు కేటాయించారు. అప్పట్లో పనులు నామమాత్రంగా చేపట్టడంతో డ్యాంకు అక్కడక్కడ రంధ్రాలు పడ్డాయి. ఈ డ్యాం నుంచి నాయినికత్వ ద్వారా ముత్తిరెడ్డిపల్లి తీగలకుంట, కోడేరు కొప్పురాశికుంట, నాగులపల్లి నల్లచెరువు, శేషప్పకుంట, ఎత్తం పెద్దచెరువులకు నీరు చేరేది. వీటికింద సుమారు 2వేల ఎకరాల సాగయ్యేవి. అయితే 2007లో మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎల్‌ఐ) ప్రాజెక్టులో భాగంగా నిర్మితమైన జొన్నలబొగుడ రిజర్వాయర్ నుంచి కోడేరు, జనుంపల్లి, నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి, తుర్కదిన్నె, గ్రామాల మీదుగా పసుపుల పాన్‌గల్ బ్రాంచి కాల్వను తవ్వారు. ఈ కాల్వ వల్ల తుర్కదిన్నె డ్యాంకు నీరు వచ్చే పాటు కాల్వతో పాటు వ్యవసాయ పొలాలకు నీరు వెళ్లే కాల్వలు పూర్తిగా పూడుకుపోయాయి. దీనికి తోడు డ్యాంకు ఏర్పాటు చేసిన ఐదు తూములు శిథిలావస్థకు చేరాయి. తూములకు ఏర్పాటు చేసిన ఇనుప తలుపులు కొన్ని అపహరణకు గురి కాగా మరి కొన్ని తలుపులు తుప్పుపట్టి పోయాయి. తూములకు తలుపులు లేనందున నీళ్లు కిందికి వెళ్లకుండా రైతులు మట్టిని అడ్డుగా వేశారు. డ్యాం కరకట్టపై కంపచెట్లు దట్టంగా పెరిగిపోవడంతో గ్రామస్తులు ఆ కట్టపొడవునా శవాలు పాతిపెట్టడంతో శ్మశానవాటికగా మారిపోయింది. నీటి పారుదల శాఖ అధికారులు ఇటీవల డ్యాంను మరమ్మతులు చేయటానికి సర్వే చేసి వదిలేయడంతో వర్షాకాలంలో తుర్కదిన్నె డ్యాంకు నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్యాంకు మరమ్మతులకు నిధులు కేటాయించి తుర్కదిన్నె డ్యాంను మనుగడలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

ధ్వంసమైన ఎడమ కాల్వ గోడ

నీళ్లులేక ఎండిపోయిన తర్కదిన్నె డ్యాం.

గ్రామాల వనరులపై కేంద్ర బృందం అధ్యయనం

- అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, మే 20 : కేంద్ర సెక్రటేరియేట్ పరిధిలోని వివిధ శాఖల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలోని 5గ్రామాల్లో స్థితిగతులపై అధ్యయనం చేయనున్నట్లు నాగర్‌కర్నూల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారుల బృందం పర్యటనపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలోని ఐదు గ్రామాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పర్యటించి గ్రామీణ ఆర్థిక, సామాజిక స్థితిగతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై గ్రామస్థాయి అధికారులతో సమావేశమై పలు అంశాలపై అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో స్వచ్ఛ భారత్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ అంశాల వారీగా చేపట్టిన పనులను అదనపు కలెక్టర్ బృందాల సభ్యులతో కూడిన 5బృందాల ద్వారా 26మంది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖలకు చెందిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులు శిక్షణ నిమిత్తం నాగర్‌కర్నూల్ జిల్లాలోని గ్రామాలను సందర్శించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి వాటిపై నివేదికలు తయారు చేస్తారని పేర్కొన్నారు. చందుబట్ల, గన్యాగుల, అల్లాపూర్, బిజినేపల్లి, తెలకపల్లి గ్రామాలను ఎంపిక చేసి ప్రతి గ్రామానికి 5 మంది అధికారులను ఐదురోజులపాటు ఈ నెల 20వ తేదీ సోమవారం నుంచి 24వ తేదీ వరకు సందర్శించుటకు అధికారులు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేషు, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల అసిస్టెంట్ సెక్షన్ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

శిక్షణ పొందిన క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఎస్సై మాధవరెడ్డి

కల్వకుర్తి, మే 20 : కల్వకుర్తి పట్టణంలోని మి నీ స్టేడియంలో గత నెల రోజులుగా హైదరాబా ద్, మహబూబ్‌నగర్ హెచ్‌సీఏ, ఎండీసీఏ సహకారంతో కల్వకుర్తి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడాశిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఎస్సై మాధవరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ విద్యలో క్రీడలు కూడా భాగమన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లో ప్రావీణ్య త సాధించాలని పిలుపునిచ్చారు. వేసవి క్రీడాశిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. క్రీడాకారుల్లో మరింత నైపుణ్యాన్ని పెంచేందుకు రెగ్యులర్‌గా క్యాంపులు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తాలుకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విజయ్ గౌడ్, కార్యదర్శి సుధాకర్, కోచ్ నవీన్, సహాయకోచ్‌లు పప్పు రా జు, షఫీ, అంజి, మహేశ్, రాజు, అతీఫ్, సీనియర్ క్రీడాకారులు మహేశ్, శ్రీను, భారత్ పాల్గొన్నారు.

కాలంచెల్లిన విత్తనాలు విక్రయిస్తే చర్యలు

అచ్చంపేటరూరల్, మే 20 : గ్రామాల్లో కాలం చెల్లిన క్రిమి సంహారక మందులు, విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య హెచ్చరించారు. సోమవారం ఆయన మండలంలోని బొమ్మనపల్లిలోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్‌తోపాటు బిల్ బుక్కులు, నిల్వలు తదితర వాటిని పరిశీలించారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 20 : తిమ్మాజిపేటలో సోమవారం ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, పురుగు మందుల స్టాక్‌లను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసిన పీవోఎస్ యంత్రం విక్రయాలు జరపాలన్నారు.

చారకొండలో..

చారకొండ, మే 20 : మండలంలో సీడ్స్, ఫర్టిలైజర్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఏవో చిన్నహుస్సేన్ హెచ్చరించారు. సోమవారం మండల కేం ద్రంలో రైతువేదికలో డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మా ట్లాడారు. వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో ఏఈవోలు రేణుక, వంశీ పాల్గొన్నారు.

బొమ్మనపల్లిలో ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

అచ్చంపేటరూరల్, మే 20 : ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు డిమాం డ్ చేశారు. సోమవారం మండలంలోని నడింపల్లి గ్రామంలో ఆయన ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపా ధి కూలీల సమస్యలను పరిష్కరించాలని డి మాండ్ చేస్తూ ఈనెల 27న కలెక్టరేట్ ముట్ట డి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కూలీ లు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కా ర్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు కృష్ణయ్య, మల్లేశ్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

బిజినేపల్లిలో మోస్తరు వర్షం

బిజినేపల్లిలో కురుస్తున్న వర్షం

బిజినేపల్లి, మే 20 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మోస్తరు వర్షం కురిసింది. ప్రధానంగా పాలెం, పోలేపల్లి, మంగనూర్, బిజినేపల్లి గ్రామాల్లో వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. వానకాలం సాగుకోసం సిద్ధమవుతున్న పొలాలు దున్నుకునేందుకు వీలుగా ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గాలి దుమారం లేకుండా వర్షం కురవడంతో ఎంతో మేలు జరగనుంది.

వర్షం.. హర్షం

బల్మూరు, మే 20 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం వర్షం కురిసింది. మధ్యాహ్నం ముసురు కమ్ముకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మే నెలలో వర్షాలు వస్తే సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని చర్చించుకుంటున్నా రు. ప్రస్తుతం పొలాల్లో దుక్కులు సిద్ధం చేసుకుంటున్న రైతులు మరో రెండుమూడు వర్షాలు వస్తే విత్తనాలు వేసేందుకు కూడా రెడీ అవుతున్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు రెమ్యునరేషన్ ఇవ్వాలి

వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నాగర్‌కర్నూల్, మే 20 : పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు రెమ్యూనరేషన్ డబ్బులు రూ.600 వెంటనే అందించాలని సోమవారం తాసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. నవంబర్ 30న తెలంగాణ రాష్టంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, మే 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్‌వో డ్యూటీలు చేసి ప్రజలకు ఓటరు స్లిప్పులు పంచి పోలింగ్ బూత్‌ల దగ్గర ప్రజలకు సూచనలు చేస్తూ అనునిత్యం అందుబాటులో ఉన్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల డ్యూటీలో చేసిన శ్రమకు ఫలితం దక్కేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, అంజనమ్మ, ఉమా, పద్మజ పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

నాగర్‌కర్నూల్, మే 20 : జిల్లా కేంద్రంలో పలు చో ట్ల ఫుడ్‌సేఫ్టీ అధికారి మనోజ్‌కుమార్ సోమవారం తని ఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లోని కిరాణా దుకాణాలు, మా మిడి పండ్లు అమ్మే వ్యాపారులు, తినుబండారాలు అ మ్మే బేకరీలు, పలు హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. పలు రసాయనాలతో చేసిన పదార్థాల నుంచి శాంపిళ్లను సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపించారు. అదేవిధంగా రసాయనాలతో తయారు చేసిన వస్తువులను పరిశీలించారు.

తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్‌కుమార్

మెకానిక్‌కు ఆర్థిక సాయం అందజేత

అచ్చంపేటటౌన్, మే 20 : అచ్చంపేట పట్టణంలోని టూవీలర్ సీనియర్ మెకానిక్ అంజి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి మెకానిక్‌లు అందరూ కలిసి రూ.28 వేలు పోగు చేసి సోమవారం అంజికి అందజేశారు. వారిలో మెకానిక్ బిలాల్‌తోపాటు పట్టణంలోని పలువురు బైక్ మెకానిక్‌లు ఉన్నారు.

నేడు మామిడి రైతులకు అవగాహన

కోడేరు, మే 20 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మం గళవారం జిల్లాలోని మామిడి రైతుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉద్యానవనశాఖ కొల్లాపూ ర్ డివిజన్ అధికారి లక్ష్మణ్ సోమవా రం ప్రకటనలో తెలిపారు. మామిడి రై తులు ఉత్పత్తి, ఎగుమతులపై అదే వి ధంగా పంటకోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఉదయ్‌కుమార్, కేవీకే ఉద్యానశాస్త్ర వేత్త లు, నాబార్డు డీడీఎం, ఆపెడ జీఎం, డీఆర్‌డీవో పీడీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమశాఖ అధికారులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కల్వకుర్తి, మే 20 : కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని 5 విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో మంగళవారం ఉదయం 6గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సీపీడీసీఎల్ ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీనివాస్ తెలిపారు. కల్వకుర్తి ఓల్డ్ సబ్‌స్టేషన్ పరిధిలో రెండు ఫీడర్లతో పాటు, రాచూర్, తర్నికల్, పొల్కంపల్లి, బొల్లంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వారు చెప్పారు. పట్టణంలోని బస్టాండ్, శివాజీచౌక్ ప్రభుత్వ దవాఖాన, మహబూబ్‌నగర్ చౌరస్తా, మార్చాల రూట్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ, మే 20 : మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన బన్నీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కుటుంబాన్ని సోమవారం మాజీ వైస్ ఎంపీపీ సాంబయ్యగౌడ్ పరామర్శించి, రూ.13,500 ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు శంకర్ ఉన్నారు.

చెరువు పనులు పరిశీలన

లింగాల, మే 20 : చెరువులోని పూడిక తీత పనులు చేపట్టడం ద్వారా నీటి సా మర్థ్యం పెరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని వల్లభాపూర్ శివారులో చెరువు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధి కూలీల మస్టర్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్యేకు వినతి

చారకొండ, మే 20 : మండలంలో గోకారం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డికి సోమవారం నాయకులు విన్నవించుకున్నారు. గ్రామ ప్రజలు కల్వకుర్తిలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామ సమస్యలపై మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా గోకారం ప్రాజెక్టుతో పాటు బీటీ రోడ్డు తదితర సమస్యలు ఆమన దృష్టికి తీసుకెళ్లారు. వారిలో బొడ్డుపల్లి శ్రీను, ఎండీ. నిరంజన్, దామర్ల కృష్ణయ్య, రామకృష్ణ, మల్లయ్య ఉన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

చారకొండ, మే 20 : గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీవో వెంకటేశ్ అన్నారు. సోమవారం మండలంలోని జూపల్లి, తిమ్మాయిపల్లి, సారంబండతండాలో పంచాయతీ రికార్డులు, పల్లెప్రగతి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలన్నారు. నర్సరీలో మొక్కలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొని మొక్కల సంరక్షణకు కృషి చేయాలని చెప్పారు. ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచేవిధంగా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.

గ్రామాభివృద్ధిపై సమీక్ష

పెద్దకొత్తపల్లి, మే 20 : మండలంలోని వెన్నచర్లలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామాభివృద్ధి పనులపై ఎంపీపీ ప్రతాప్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ నిర్మా ణ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ యూసుఫ్‌అలీ ఎంపీడీవో నాగేంద్రం, డిప్యూటీ తాసీల్దార్ రమేశ్‌నాయక్, ఉన్నారు.

జూనియర్ కళాశాల అదనపు ప్రిన్సిపాల్‌గా అనసూయ

నాగర్‌కర్నూల్, మే 20 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా అనసూయ సోమవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ బాలికల కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించనున్నారు. ఇక్కడ పనిచేసిన రెగ్యులర్ ప్రిన్సిపాల్ మాధవి విదేశీ పర్యటనకు వెళ్లారు. కాగా జూలై 10వ తేదీ వరకు అనసూయ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి పదవ వార్షికోత్సవం

వంగూరు, మే 20 : మండలంలోని ఉప్పల్‌పహాడ్‌లో సోమవారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 10వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కూన చంద్రశేఖర్, గ్రామ పెద్దలు సతీష్‌కూన, కృష్ణారెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.